కథ

## బ్రాహ్మీముహూర్త సమయం.

**ఆకాశంలో దేవతలు, ఋషులు, సిద్ధులు, సాధ్వులు సంచరించే వేళ అది. ప్రశాంత ప్రకృతి, శీతల ప్రాతఃపవనాలు శరీరాన్ని, మనసుని సుఖసంతోషాలకు లోను చేసే శుభఘడియలు అవి.**

# ఆనందం

అలవాటు ప్రకారం చీకటితోనే లేచి కాలకృత్యాలు తీర్చుకుని తలారాస్నానం చేసి నిశ్చలమైన స్థితిలో, ఏకాంత ప్రదేశంలో బాసినపెట్టు వేసుకుని కూర్చున్నాడు శివప్రసాద్.

కళ్ళు మూసుకుని, శరీరాన్ని నిటారుగా నిలిపి ధ్యాన నిష్ఠలో బాహ్యప్రపంచాన్ని మర్చిపోతుంటే కళ్ళముందు దైవదర్శనం లభిస్తుంది నిత్యం ఆయనకు. ఆ యోగసాధన ఆయనకు ఎంతో హాయి, ఆనందాన్ని ప్రశాంతతను కలిగిస్తుంది.

దైవధ్యానం తర్వాత గడియారం వంక చూసే అవసరం లేకుండానే దైనందిన కార్యక్రమాలు క్రమబద్ధంగా జరిగిపోతాయి శివప్రసాద్‌కు. పేపరు చదవటం ఓ గంట పని.

ఆ తర్వాత, 'ఏమండీ టిఫిన్‌కు రండి' అని పిలుస్తుంది ఇల్లాలు భవాని. ఆ రోజు అలాగే పిలిచింది.

మూడు ఇడ్లీలు వేడివేడిగా తీసి ప్లేట్లో పెట్టింది. మాట్లాడకుండా ఒకటి తీసి పక్కన పెట్టాడు శివప్రసాద్.

"ఆ ఒక్కటీ ఎక్కువవుతుందా?"

"నోటికి ఎక్కువ కాదు. కానీ కడుపునకు ఎక్కువవుతుంది"

"అంటే?"

"రుచికి బాగుంటుంది కానీ ఆరోగ్యానికి సరిపడదు"

"చచ్చీచెడీ కష్టపడి చేసాను"

"నువ్వు చెయ్యటానికి కష్టపడ్డావు. నేను తిని కష్టపడాల్సి వస్తుంది" ఆ సంభాషణ రోజూ అలాగే సాగుతుంది.

భర్తకు కొసరి కొసరి వడ్డించాలన్న ఆమె కోర్కె ఏనాడూ తీరదు.

'టిఫిన్ బాగుంది. చట్నీ చాలా రుచిగా వుంది' అని మెచ్చుకుంటూ 'ఇంకొంచెం వెయ్యి' అని అడిగి మరీ వేయించుకుంటే ఏ ఇల్లాలి కైనా ఆనందం. ఆమె మనసులోని కోర్కెను గ్రహించినట్లుగా "మమ్మీ టిఫిన్ రెడీనా? ఆకలి దంచేస్తోంది?" అంటూ సుడిగాలిలా వచ్చాడు హేమంత్.

అడగటం ఆలస్యం ప్లేట్లో [illegible]ంగబా నాలుగు ఇడ్లీలు పెట్టి

"రా హేమంత్! తిను" అని ప్రేమగా కొడుకుని పిలిచింది భవాని.

"భవానీ! ఆ ఇడ్లీలు హాట్‌ప్యాక్‌లో వేసెయ్" అని భార్యకు చెప్పి

"హేమంత్ నువ్వు స్నానం చెయ్యలేదు కదూ. నిద్ర మంచం మీద నుంచి నేరుగా డైనింగ్ రూమ్‌లోకి రావటం మంచి పద్ధతి కాదు. వెళ్ళి స్నానం చేసిరా" అన్నాడు శివప్రసాద్. ఆయన నోట్లోంచి ఏ మాట వచ్చినా అది ఆజ్ఞలా వుంటుంది.

"డాడీ..నాకు.."

"డాడీ..కాదు నాన్న. ఇంకోటి కూడా గుర్తుపెట్టుకో. మమ్మీ కాదు అమ్మ. అమ్మ అన్న పదంలో కమ్మదనం వుంది. మమ్మీ అన్న పదంలో ప్రిజర్వ్ చేసిన శవం అనే మరో అర్థం కూడా వుంది. ఇంకోసారి అలా పిలవకు" తండ్రి మాటల్లోని గాంభీర్యం, పురమాయిస్తున్నట్లుండే ఆ కంఠం విన్నాక మరి మారు మాట్లాడలేక వెళ్ళిపోయాడు హేమంత్.

"పాపం వాడికి ఆకలేస్తున్నట్లుంది. మీ మాటలకు కోపం వస్తే ఏమీ తినకుండానే వెళ్ళిపోయాడు."

"చెప్పటం నా ధర్మం. వినకపోతే వాడి ఖర్మం. వాడికి కోపం వచ్చిందంటే వాడు నా మాటల్లోని మంచిని గ్రహించలేదని అర్థం. వాడి బాగును కోరుకునే తల్లివి గనుక నీకూ చెబుతున్నాను. నా మాటల్లోని భావం నువ్వయినా వాడికి తెలిసేలా చెప్పు" అని టిఫిన్ ముగించి, ఓ కప్పు పాలు తాగి ఆఫీసుకు వెళ్ళటం కోసం తయారవుతున్నాడు శివప్రసాద్. ఇంతలో శ్రావణి అక్కడకు వచ్చి

"మీరు ఆఫీసుకు వెళుతూ నన్ను మా కాలేజీ దగ్గర దింపుతారా నాన్నా?" అని అడిగింది.

"అలాగేనమ్మా. తప్పకుండా టిఫిన్ చేసావా మరి?"

"చేసాను నాన్నా"

"అయితే పద" అని కూతురితో సహా బయటికి నడిచి స్కూటర్ తీసి స్టార్ట్ చేసాడు.

వాళ్ళలా బయటకు వెళ్ళగానే ఇలా..విసురుగా తనగదిలో నుంచి బయటకు వచ్చాడు హేమంత్.

"మమ్మీ. ఏమిటసలు ఆయన ప్రతిదానికీ రిస్ట్రిక్షన్స్ పెడతాడు?"

"ఆయన ఎవరు?" కోపంగా అడిగింది భవాని.

"అదే-నాన్న"

"రిస్ట్రిక్షన్స్ కాదు. క్రమశిక్షణ .డిసిప్లిన్.

"ఆ డిసిప్లిన్ ఏదో ఆయన్నే పాటించమను. నా స్వేచ్ఛను చంపుకోవటం అంటే నావల్ల అయ్యే పనికాదు. పొద్దున్నే ముసి ముసి చీకట్లతో లెమ్మంటాడు. చల్లటి నీళ్ళతో స్నానం చేయమంటాడు. రేడియో పెట్టనివ్వడు. టి.వి.చూడనివ్వడు, డ్యాన్స్ చెయ్యనివ్వడు. ఎలాగమ్మా ఇక బతికేది? జీవితం వున్నది ఎందుకు ఎంజాయ్ చేయటానికేగా. సరదాగా ఆనందంగా గడపాల్సిన వయసులో ఆయనలా ముక్కుమూసుకుని తపస్సు చేసుకోవటం నావల్లకాదు"

"ఆయన ముక్కు మూసుకుని, కళ్ళు మూసుకుని తపస్సు చేయటం లేదు. జీవితాన్నే తపస్సుగా భావించిన వ్యక్తి మీ నాన్నగారు. కోపం కాస్త తగ్గించుకుని ప్రశాంతంగా ఆయన ఏది ఎందుకు చెబుతున్నారో ఆలోచించు. అకారణ ద్వేషాన్ని మాని కన్నతండ్రిగా, నీ శ్రేయోభిలాషిగా ఆయన్ని చూడటం మొదలుపెడితే అప్పుడు నీకు ఆయన అర్థమవుతారు" అంది భవాని.

"మీరు ఇద్దరూ ఇద్దరే. కూడబలుక్కున్నట్లు మాట్లాడతారు. ఒక్కనాడయినా ఆయన మాటల్ని కట్ చేసి మమ్మల్ని సపోర్ట్ చేయవు కదా"

"నువ్వు నాకా అవకాశం ఇస్తే కదా హేమంత్."

"అంటే?"

"ఎప్పుడయినా ఒక్కసారయినా నీ మాటల్లో మంచి ఉన్నదని అనిపించేలా మాట్లాడితే కదా నేను నీకు సపోర్టు చేయడానికి"

"నా మాటలు మీకు అలాగే అనిపిస్తాయి. నా వయసులో వుంటే మీకు తెలిసేది?"

"నీ వయసు దాటాకే ఈ వయసుకొచ్చాం"

"కానీ ఆ రోజులు వేరు. ఈ రోజులు వేరు. నీకన్నా మా ఫ్రెండ్ వాళ్ళ మమ్మీలే నయం. వాళ్ళ డాడీ కోపం చేసినప్పుడు..చాటుగా పిలిచి బుజ్జగించి..డబ్బులిచ్చి పంపిస్తారు"


"ఎవరో కొందరు చేసే పొరపాటు... అందరినీ చెయ్యమనటం నీ అజ్ఞానానికి ఓ ఉదాహరణ హేమంత్. అలా దురుసుగా మాట్లాడి పరోక్షంగానయినా సరే మీ నాన్నగార్ని కించపరచకు. ఆయన మహానుభావులు. చేతనయితే ఆయన సంస్కారాన్ని, గొప్పతనాన్ని కొంతయినా అలవరచుకోటానికి ప్రయత్నం చెయ్"

"మాట్లాడితే చాలు. ఈ ఇంట్లో ఒక్కొక్కళ్ళు ఒక్కొక్క లెక్చర్ ఇస్తారు. ఛీ! ఛీ! ఇక్కడ నాకు స్వేచ్ఛ కాదు, మనశ్శాంతి కూడా లేకుండా పోయింది. ఈ ఇల్లు కన్నా జైలు నయం"

"జైలులో వుండేది నేరస్థులు. అది నీకు 'నయం' ఎలా అయిందో నాకు అర్థం కావటం లేదు. నువ్వు కాస్త ఆ రోషాన్ని ఆవేశకావేశాలను తగ్గించుకుని కుటుంబంలోని నీ వాళ్ళమీద ప్రేమను పెంచుకుంటే ఈ ఇల్లు నీకంటికి దేవాలయంలా కనిపిస్తుంది. శాంతంగా ఆలోచిస్తే నా

మాటల్లోని నిజం నీకే బోధపడ తుంది" అంది భవాని కొడుకును బుజ్జగిస్తూ.

"నాకు అంత ఓపిక లేదు. కొద్దిగొప్పో ఏమయినా వున్నా నీ హితబోధతో 'ఉష్! క' అయింది. ఆవతల నా ఫ్రెండ్స్ నాకోసం ఎదురు చూస్తూ వుంటారు. ఇప్పటికే ఆలస్యం అయింది" అంటూ వెళ్లబోతున్న కొడు కుని ఆపి-



"బాబూ! హేమంత్ టిఫిన్ ' అంది భవాని.

"వద్దు. కడుపు నిండిపోం ది" అంటూ వెళ్ళిపో యాడు హేమంత్. వెనక నిల న్న తల్లి కళ్ళల్లో గిర్రున తిరిగిన కన్నీటిని చూడలేదుగా చూసివుంటే 'అయ్యో పాపం! అమ్మ' అని ఒక క్షణ నా అనుకుని వుండేవా డేమో.

* * *

సెక్షనాఫీసర్ శివప్రసాద్ ఫీసులో అడుగుపెట్టా డంటే ఆ సెక్షన్‌లో పనిచేసే ఉ గులందరికీ హడల్.

ఒక్కటి కూడా పెండింగ్ ఫై ల్ వుండదు. ఒక్క పొర పాటు కూడా ఎక్కడా దొర్లదు. ఒక్కరి విషయంలోనూ అన్యాయం, అక్రమం జరగదు.

శివప్రసాద్ అంటే పై అధి కారులకు 'ఆ ఆఫీసుకు ఒక ఎసెట్' అన్న అభిప్రాయ వుంది. ప్రతి ఉద్యోగీ అయనలాంటి వాడే అయితే ఈ దేశం పరిస్థితి ఎంతో ఉన్నతంగా వుండేది అనుకుం టారు. శివప్రసాద్ సహో ద్యోగులు కొంతమందికి మాత్ర అయన తమకు దాపు రించిన ఒక పీడగా భావిస్తుంటా రు.

నిజానికి ఆ సెక్షన్‌లో 'అమ మ్యా'లకు అవకాశాలు దండిగా వున్నాయి. లోగడ ఒక న్షన్ ఫైల్ మీద బరువు పెడితేగానీ ఆ ఫైల్ ప్రొసెస్‌లో ముందుకు నడవలేదని తెల్సి దానికి సంబంధించిన పె న్‌క్లర్క్‌ను పిలిచి మళ్ళీ జీవితంలో ఎప్పుడూ లంచాని చేతులు జాపకుండా చీవాట్లు పెట్టాడు శివప్రసాద్. చీవాట్లు పెట్టడమంటే రంకెలేసి, ఆయాసపడి తిట్టిన ట్టు తిట్టకుండా తిట్టా డని కాదు. మరి?

"రాజారామ్‌గారూ! రెండు రోజులు ఒక ముఖ్య మైన పని పడి నేను లీవు పెడితే మీరు సెక్షన్‌లో చేసిన పనేమిటి?"

"ఏం చేసాను?"

"ఇలా నా కళ్ళలోకి చూసి సమాధానం చెప్పండి"

రాజారామ్ కొద్దిగా తలెత్తి ఆయన వంక చూడ బోయి చూడలేక రెప్పలు వాల్చి నేల చూపులు చూడటం మొదలుపెట్టాడు.

ధార్మికత ఉట్టిపడుతున్నట్లుగా వున్న గంభీరమైన ఆ ముఖం, నీతి, నిజాయితీలకు నిలయాలుగా వున్న ఆ కళ్ళు, వెలుగుతున్న అగ్నిశిఖలా మూర్తీభవించిన పవిత్ర త్రిభుకుటి మధ్యవున్న ఆ ఎర్రటి కుంకుమ రాజారా మ్‌ని భయపెట్టాయి. దోషిలా నిలబెట్టాయి అతని ముందు.

"రాజారామ్‌గారూ! జీవితంలో భరించలేనిది, ఏ ఒక్కరికీ ఎదురు కాకూడనిది అయిన పరిస్థితి ఏమిటో తెల్సా మీకు? ఇలా ఒకరి ముందు కళ్ళు వాల్చి, తలవం చుకొని నిల్చోవలసిన పరిస్థితి. ఎన్ని డబ్బులు సంపాదిం చినా, ఎన్నెన్ని మేడలు కట్టినా ఇలా తప్పు చేసి తలవంచు కునే మనిషి నా దృష్టిలో పరమదరిద్రుడు. డబ్బు ఎంత సంపాదించామన్నది కాదు ముఖ్యం ఎలా సంపాదించా మన్నది ముఖ్యం. డబ్బే సంపాదించదలుచుకుంటే ఇలా తెల్లబట్టలు వేసుకుని, పని పేరుతో పనిబడి మన దగ్గ రకు వచ్చిన వాళ్ళను ఇబ్బంది పెట్టి సంపాదించనక్కర లేదు. అక్రమంగా ధనార్జన చేయదలుచుకున్న వాళ్ళకు ఎన్ని మార్గాలు లేవు? దొంగతనం, వ్యభిచారం ఇలా..."

రాజారామ్ కళ్ళలో గిర్రున నీళ్ళు తిరిగాయి. "క్షమిం చండి సార్. మరోసారి ఇలా జరగదు"

"ఇలా మాట్లాడి మీ మనసు నొప్పించవలసి వచ్చినందుకు నేనూ బాధపడుతున్నాను. ఉద్యోగ ధర్మం కన్నా ఎక్కువ దారి తప్పు తున్న మిమ్మల్ని చూసి నా మనసెం దుకో చూస్తూ వూరుకోలేదు. అందుకే సాటి మనిషిగా మందలిం చవలసి వచ్చింది. ఆదిలోనే అడ్డు కోకపోతే ఒక తప్పు వంద తప్పు లకు దారితీస్తుంది అన్నది నా భయం"

"థాంక్స్ సార్. మీరు నాకు చాలా మేలు చేసారు. మిమ్మల్ని జీవి తాంతం గుర్తు పెట్టుకుం టాను"

"రాజారామ్ నువ్వు యువకుడివి. జీవితంలో ఎంతో ఎదగవలసినవాడివి. సక్రమమైన మార్గంలో నడు లేదంటే ముందు ముందు జీవితం దుర్భరమైపోతుంది. నేను గాఢంగా నమ్మే ఒక విషయాన్ని నీ శ్రేయోభిలాషిగా నీకు చెబుతాను విను. జీవితంలో న్యాయంగా మనం కష్ట పడి సంపాదించే ప్రతి పైసా మన మంచికి, సుఖానికి ఉపయోగపడుతుంది. అన్యాయంగా, అక్రమంగా, ఎదుటివాళ్ళను పీడించి సంపాదించే ప్రతిపైసా ఎలా వచ్చిందో అలాగే రోగాలకు, రొష్టులకు, వ్యర్థమైన పను లకు ఖర్చయిపోతుంది. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కోరుకునే వ్యక్తికి కావలసింది డబ్బు కాదు రాజారామ్ మనశ్శాంతి, తృప్తి."

"మీ మాటలు ప్రత్యక్షర సత్యాలు సార్. మీరు ఈ రోజునుండీ నాకు గురువులు, పితృసమానులు. ఇక నుండీ మీ మార్గంలోనే నడుస్తాను. ఈ ఒక్కసారికి నన్ను క్షమించండి. పాప ప్రక్షాళనగా మీరు ఏది చేయమంటే అది చేస్తాను.."

డా. కొఠారి వాణీచలపతిరావు

"ఇంతవరకు..నువ్వు పడుతున్న పశ్చాత్తాపమే నీ తప్పును ప్రక్షాళన చేసేసింది. జీవితంలో మళ్ళీ ఎప్పుడూ నువ్వు ఇలా చెయ్యవు. నాకు తెలుసు! 'వర్క్ ఈజ్ వర్షిప్' మన వృత్తిధర్మాన్ని, మన ఉద్యోగ ధర్మాన్ని సక్రమంగా నిర్వహించడమే మనం ఆ భగవంతునికి చేసే పెద్ద పూజ. మానవసేవే మాధవ సేవ. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకుని మసలుకుంటే చాలు. వెళ్ళు. వెళ్ళి నీ పని చూసుకో" అంత సేపు సున్నితంగా మందలించి ఆ ఆఖరు మాటలలో ఆప్యాయత పుట్టిపడుతున్న కంఠంతో రాజారామ్ వంక ప్రేమగా చూస్తూ అన్నాడు శివప్రసాద్.

ఆ ఆదరణకు కరిగిపోయాడు రాజారామ్.

* * *

మొదటి నుంచీ రాత్రులు పెందలాడే భోజనం చేసి పక్క మీదకు చేరటం అలవాటు శివప్రసాద్‌కు. గత ముప్ఫయి సంవత్సరాలుగా భర్త అడుగు జాడలలో నడుస్తున్న ఆ ఇల్లాలికీ అదే అలవాటు. అర్ధరాత్రి పక్క ఎక్కి..మళ్ళీ అపరాహ్ణానికి పక్క దిగే ఆధునిక సంస్కృతి వాళ్ళదరికి చేరటానికి జంకి ఓటమని ఎప్పుడో అంగీకరించింది. మంచినీళ్ళ చెంబు, గ్లాసుతో గదిలోకి అడుగుపెట్టింది భవాని.

చిరునవ్వుతో ఆహ్వానం పలికాడు శివప్రసాద్.

అటు తిరిగి పడుకున్న భార్య భుజం మీద చెయ్యి వేసి "భవానీ! ఇటు తిరుగు" అన్నాడు.

"....."

"ముసలివాళ్ళం అయిపోతున్నామన్న భావన ఈమధ్య నీలో కలుగుతోంది కదూ. అందుకే నాకు దూరం దూరంగా ఉంటున్నావ్"

ఆ మాటలకు భర్తవైపు తిరిగింది భవాని.

"ముసలివాళ్ళం కాక ఇంకా పడుచువాళ్ళమా? అయినా ఎప్పుడూ ధ్యానం, ధర్మచింతనతో పైకి గంభీరంగా ముభావంగా ఉండే మీ లోపల కూడా ఒక సరసుడు ఉన్నాడా? ఆశ్చర్యమేస్తుంది"

"ఎందుకుండడు? నేను సన్యాసిని కాదు, సంసారిని. గృహస్థ ధర్మం అన్ని ధర్మాలలోకీ గొప్పది తెల్సా? పైగా ముప్ఫయి సంవత్సరాలుగా నా అడుగులో అడుగువై, నా మాటలో మాటవై, నా శరీరంలో అర్ధభాగానివై నాతో సహజీవనం చేస్తున్నదానివి. నిన్ను నిరాదరణ చెయటం, నన్ను నేను నిరాదరణ చేసుకోవటం వంటిదే." భార్యను దగ్గరకి తీసుకుంటూ అన్నాడు శివప్రసాద్. ఆయన బాహువుల్లో అందంగా ఒదిగిపోయి తనను తాను మర్చిపోయేంత ఆనందాన్ని అనుభవించింది భవాని.

"ఏమండీ!"

"ఊ"

"మీ మనోసంకల్పం, మీ హృదయ ఔన్నత్యం ముందు నేనెందుకూ పనికిరానన్న భావం కలుగుతోంది. నేను మీకు తగిన దాన్నేనా అని అనుమానం వస్తుంటుంది అప్పుడప్పుడూ"

ఆ మాటలకు శివప్రసాద్ పెదవుల మీద చిరు లాస్యం క్షణంపాటు ఓ మెరుపులా మెరిసి మాయమైంది.

"భవానీ! ఉదయం లేచిన దగ్గరినుంచీ, రాత్రి పడుకోబోయే వరకు ఇంటెడు చాకిరీ చేసి అందరి అవసరాలూ తీరుస్తున్నావు. నీ ప్రాణాలకు తెగించి నీ ఈ సంతానానికి జన్మనిచ్చి, వాళ్ళ ఆలనాపాలన, పోషణ బాధ్యతలు నిర్వహిస్తున్నావు. ఇది మహా యజ్ఞం. ఏకాగ్రతతో నువ్వు చేస్తున్న ఓ మహాతపస్సు. ఓ ఇల్లాలిలా, ఓ భార్యగా, ఓ అమ్మగా నీ ధర్మాన్ని నువ్వు నిరంతరం..విరామం లేకుండా ఆచరిస్తూ పోతున్నావ్. ఇంతకన్నా ఇంకా ఏం చెయ్యాలి నువ్వు మాకు? ఏ విషయంలో నువ్వు నాకన్నా తక్కువ అని నీ ఆలోచన? భవానీ! వుయ్ ఆర్ మేడ్ ఫర్ ఈచ్ అదర్. మన పేర్లు కూడా ఎంత చక్కగా కలిసాయో చూడు. నేను శివుణ్ని. నువ్వు పార్వతివి" చిరునవ్వుతో అన్నాడు శివప్రసాద్.

"శివుడు, పార్వతి అంటున్నారు. నెత్తిమీద ఏ గంగమ్మనయినా తెచ్చిపెట్టుకోలేదు కదా కొంపదీసి" మూతిని సున్నాలా చుడుతూ అంది భవాని.

"ఏ ది చూడు... నెత్తిమీద ఏమయినా ఉందేమో" తల... చూపిస్తూ తమాషాగా అన్నాడు శివప్రసాద్.

"లేదు లెండి"

"ఎలా వుంటుంది? ఆపాదమస్తకం నువ్వే ఆక్రమించుకున్న తర్వాత?"

* * *

అప్పుడు రాత్రి పన్నెండు గంటలయింది.

సన్నగా ఏవో మాటలు బయటి నుంచి వినబడుతుంటే ఇద్దరికీ ఒకేసారి మెలకువ వచ్చింది.

భవాని మెల్లిగా తలుపు తెరిచి సందులో నుంచి చూసింది. వెనకనే వచ్చి నిల్చున్న శివప్రసాద్ బయట హేమంత్, శ్రావణి ఏదో మాట్లాడుకోవటం గమనించి "ఉష్!" అని భార్యకు తలుపు తియ్యవద్దన్నట్లు సైగ చేసాడు.

"అన్నయ్యా! ఇప్పుడా ఇంటికి రావడం? అదీ ఈ స్థితిలో.." కొద్దిగా తూలుతూ, మత్తుగా మూసుకొనిపోతున్న కళ్ళతో తలుపు తీయగానే దర్శనమిచ్చిన హేమంత్ నుద్దేశించి అంది శ్రావణి.

"ఫ్రెండ్స్‌తో కలిసి బయటికి వెళ్ళాను. హస్క్ కొట్టుకుంటూ కూర్చుంటే కాస్త లేట్ అయింది. అందుకని ఇప్పుడు నువ్వు కూడా నాకో లెక్చర్ ఇవ్వబోతున్నావా?"

"గట్టిగా మాట్లాడకు. అమ్మ, నాన్న నిద్రపోతున్నారు. నిన్నీ పరిస్థితిలో చూస్తే అమ్మ బాధను తట్టుకోలేక ఏడుస్తుంది. నాన్న గుండె ఆగిపోతుంది."

"ఏదో కొంపలంటుకొనిపోయినట్లు, చెయ్యరాని పనేదో చేసినట్లు అలా గింజుకుంటావ్. ఫ్రెండ్స్ బలవంతం మీద ఒక్క పెగ్గే తీసుకున్నాను"


"గట్టిగా మాట్లాడకు అన్నానా. కుటుంబానికి మచ్చ తెచ్చేపని చేసి పైగా ఏం చేసానని అడుగుతున్నావా? శివప్రసాద్‌గారి కొడుకు 'ఇలా' అని బయట ఎవరికయినా తెలిస్తే, నిన్ను గురించి ఎవరో చెడుగా అనుకుంటుంటే నాన్న తట్టుకోగలరా? ఎలాంటి మనిషి ఆయన! అమ్మ మనల్ని ఎంత పద్ధతిగా, ఎంత ఉన్నతంగా పెంచింది? విద్యాబుద్ధుల్ని చెప్పించి మనల్ని ఒక గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దటం కోసం ఎంత శ్రమపడింది? దానికి మనం ఇస్తున్న ప్రతిఫలం ఇదా?"

"శ్రావణీ! షటప్! బీ యిన్ యువర్ లిమిట్స్"

"హద్దులు మీరుతోంది నువ్వు. నేను కాదు. నాకన్నా పెద్దవాడివి. నేను తప్పు చేస్తే మందలించవలసిన వాడివి. నేనే నిన్ను మందలించవలసి వచ్చినందుకు. నీకు సిగ్గుగా వుందో లేదో గానీ నాకు మాత్రం చాలా చిన్నతనంగా వుంది. సిగ్గు లేదూ తాగి ఇంటికి రావటానికి. నీ వయసెంతని. నీ అనుభవం ఎంతని నువ్వు అమ్మా, నాన్నలను ఎదిరించి మాట్లాడుతున్నావ్. ఈ వయసులో ఇలా చెడు తిరుగుళ్ళు తిరిగే నీ బతుకు ముందు ముందు ఏ బురదగుంటలోకి ఈడ్వబడుతుందో ఏనాడైనా ఆలోచించావా? నీ చదువు, నీ సంస్కారం ఎక్కడికిపోయాయి. నీ మెదడు సరిగా

## నాగ్-వర్మ కాంబినేషన్

**నాగార్జున-రామ్‌గోపాల్ వర్మ కాంబినేషన్‌లో వచ్చిన 'శివ' సృష్టించిన సంచలనం అంతా ఇంతా కాదు. ఆ తర్వాత వీళ్లిద్దరు కలిసి పనిచేసిన 'అంతం', 'గోవిందా గోవిందా' సినిమాలు వచ్చి చాలా కాలమైంది. మళ్లీ ఇన్నాళ్లకి వీళ్లిద్దరి కాంబినేషన్‌లో ఓ సినిమా రావచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఇది తెలుగు సినిమా కాదని, హిందీలో నిర్మాణం కావచ్చని కూడా అంటున్నారు.**



ఎందుకు ఆలోచించదు? చేస్త ్రది చెడు సావాసమా, మంచి సావాసమా అని కూడా ఆలోచించలేని మూర్ఖు డిగా మారిపోతున్నావా రోజు రో కీ"

శ్రావణి మాటలకు హేమ త్ మత్తు సగం వది లింది. జీవితంలో మొట్టమొ ఒసారి మందు రుచి చూడటం, అది ఇముడకుండా వెల్లి కంటపడటం వల్ల కాస్త దిగాక తప్పలేదు.

"ఏదో పొరపాటయింది లే ఇంక వదిలేయ్"

"మొదటిసారి తెలియక చే ్ అది పొరపాటు అవు తుంది. పదే పదే దాన్నే అలవా ాగా చేస్తే అది 'తప్పు' అవుతుంది."

"ఈరోజే ఇదే మొదటిసారి.

"అయితే ఇది వ్యసనంగా ారే ప్రమాదం నుంచి నిన్ను నువ్వు తప్పించుకునే ప్ర ుత్నం చెయ్. లేకుంటే పతనమైపోతావ్. నీ పతనం నీ ి ్కడితోనే ముగిసిపోదు. కుటుంబం మొత్తానికి శాపమై ి ట్టుకుంటుంది. అప్రతి ష్ఠతో అందరూ తలలు వంచు ుని చావలేక బతకాల్సి వస్తుంది. ఈ విషయం గుర పెట్టుకో. వెళ్ళు, వెళ్ళి ముఖం కడుక్కుని రా..అన్నం ె ంతాను" అంది శ్రావణి డైనింగ్ టేబుల్ వైపు వెళుతూ.

"నాకు అన్నం వద్దు"

"కాదు నువ్వు తినాలి. అ ్మ నీకిష్టమైన కూరలు చేసి, కంచంతో సహా టేబుల్ మీద పెట్టి వెళ్ళింది. అన్నయ్య వస్తే నేను పెడతాన నువ్వెళ్ళి పడుకొమ్మా అని నేనే చెప్పాను. ఎందుకలా ప్పానో తెల్సా నువ్వెంత ఆలస్యంగా వస్తావోనన్న భయం ి. అమ్మనలా పంపించ టమే మంచిదయింది. లేకుం ి నిన్నీ స్థితిలో చూసి ఆమె గుండె బద్దలై వుండేది. ఉదయాన్నే లేచి నిండుగా వున్న గిన్నెలు, ఎం ిలికాని కంచం చూస్తే నువ్వు అన్నం తిననం ికు బాధపడు తుంది. అందుకయినా నువ్వు ి ి తీరాలి".

మాట్లాడకుండా వచ్చి ి ుపవంచుకొని కంచం ముందు కూర్చున్నాడ హేమంత్. కంచంలో అన్నం పెట్టబోయిన శ్ర ావణికి టప టప రెండు కన్నీటి బొట్లు ఖాళీ కంచంలో పడటం చూసి ఆశ్చర్యపోయిం ి హేమంత్ భుజం మీద చేయి వేసి బాధపడకు అన్నయ్యా. ఇకనుండైనా నిన్ను నీ మనసును వట్టిలాగుతున్న ఆ బయటి ప్ర ుంచపు కృత్రిమ ఆకర్ష ణల నుండి నిన్ను నువ్వు నిగ్రహి ుచుకోవటానికి ప్రయ త్నించు. నువ్వు అనుకుంటు ్న ఆ ఆనందం, ఆనందం కాదు. మంచి మార్గా నడిచి చూడు. అందరూ మెచ్చేలా, అందరికీ ఉపయోగప డేలా ప్రవర్తించి చూడు. అప్పు ి నీకే తెలు స్తుంది అసలు ఆనంద అంటే ఏమిటో..ఏది క్షణికమో..ఏది ాశ్వతమో నువ్వే గుర్తిస్తావు."

"....."


"నీకన్నా చిన్నదాన్ని నీకు ీతులు బో ిస్తున్నందుకు కోపంగా వుందా అన్నయ్యా" కంచంలో పు ుసు వడ్డిస్తూ అంది శ్రావణి.

"లేదు. ఈ ఇంటి వాతావరణం, మన అమ్మా, నా ్నల పెంపకం నీమీద చూపించినట్లు నామీద తమ ప్ర ావాన్ని ఎందుకు చూపించలేదా అని ఆలోచిస్తు నా ను"

"అది నీ తప్పు కాదు. ఈ వ్యవస్థలో వున్న పెద్ద లో ుం"

బయట హాలులో అన్నా, చెల్లెళ్ళ మధ్య జరిగిన ఆ సం భాషణను అంతవరకూ చీకటిలో నిల్చొని నిశ్శబ్దంగా వి ్న శివప్రసాద్, భవాని మౌనంగా వెళ్ళి మంచం మీద ప ుకున్నారు.

మాటాపలుకూ లేకుండా ఏదో దీర్ఘాలోచనలో మ ునిగి వున్న భర్తకు చేరువగా వచ్చి "ఏంటి అంతగా ఆ ోచిస్తున్నారు. ఇంక మీరేమీ దిగులు పడకండి. ఆఖ రు ి వాడు అన్న మాటలు విన్నారుగా. చేసిన పనికి వా ుు బాధపడుతున్నాడు.



మరోసారి ఇంకెప్పుడూ అలా చేయడు" అంది.

ఏమీ మాట్లాడలేదు శివప్రసాద్.

"మనం ఎంత క్రమశిక్షణగా, ఎంత జాగ్రత్తగా పెంచినా బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టాక ఎందుకో పిల్లలు చేయిజారిపోతుంటారు. ఇంట్లో వున్నంతవరకే గానీ గడప దాటి అవతల కాలుపెట్టాక ఎవరితో స్నేహం చేస్తారో, ఏ ఏ మాటల, చేతల ప్రభావానికి లొంగిపోతారో చెప్పలేం. ఎదిగీ ఎదగని మనసులు. 'నిప్పు'ను చూసి 'పండని భ్రమపడే వయసులు. వాళ్ళని పట్టుకోవడం కష్టం.." స్వగతంలా చెప్పుకుపోతోంది భవాని.

"నీ పెంపకాన్ని నేను తప్పుపట్టడం లేదు భవానీ. అమ్మాయి శ్రావణి గురించి ఆలోచిస్తున్నాను" అని భర్త అనడంతో ఆమె మనసు తేలికపడింది.

* * *

శ్రావణికి చూస్తూ చూస్తూండగానే ఇరవై రెండు సంవత్సరాలు వచ్చాయి. చదువుకూడా పూర్తయింది. యుక్తవయసు వచ్చిన కూతురికి పెళ్ళి చేసి ఓ అయ్యచే తిలో పెట్టడం తల్లిదండ్రుల బాధ్యత. అందుకే ఇక ఆ శుభ కార్యం జరిపించాలని అనుకు న్నారు భవాని, శివప్రసాద్‌లు.

"ఇంక సంబంధాలు వెత కడం మొదలుపెట్టండి" అంది భవాని ఒకరోజు.

"అమ్మాయిని ఒకసారి పిలువు" అన్నాడు శివప్రసాద్.

"ఎందుకు?"

## గ్రేసీ పేచీ

**'ఖయామత్' అనే సినిమాలో ఓ పాటకి గాను కాస్త రొమాంటిక్‌గా కనిపించే డ్రెస్ ధరిం చాల్సి వచ్చింది గ్రేసీ సింగ్‌కి. తీరా మారిషస్‌లో షూటింగ్ మొదలయ్యేసరికి ఆ డ్రెస్‌ని చూసి 'అబ్బే! నేనిలాంటి డ్రెస్సుల్లో నటించను కదా. వేరేవి తెప్పిం చండి' అంటూ అడిగితే నిర్మాతలు ఒప్పుకోలేదట. కానీ గ్రేసీ మాత్రం పేచీ పెట్టేసరికి ఓ పని చేయమ్మా నువ్వు ముంబాయి వెళ్లిపో అంటూ సెలవిచ్చారట. ఇలా ఆ డ్రెస్ ధరించను, ఈ డ్రెస్ వేసుకోను అని మడికట్టుక్కూర్చుంటే- ఎలా అంటూ మరో హీరో యిన్‌ని రీప్లేస్ చేసే ప్రయత్నాల్లో పడ్డారట నిర్మా తలు.**

"దానికి ఎలాంటి భర్త కావాలనుకుంటోందో..దాని ఇష్టాయిష్టాలు ఏమిటో తెలుసుకోవాలి"

"శ్రావణీ" అని పిలిచింది భవాని.

చేతిలో చదువుతున్న పుస్తకంతో బయటికి వచ్చింది శ్రావణి.

"ఏంటమ్మా?"

శివప్రసాద్ ఆప్యాయంగా కూతురి వంక చూస్తూ-"కూర్చోమ్మా, నీతో కొంచెం మాట్లాడాలి" అన్నాడు.

"ఏంటి విషయం?" అంటూ తండ్రి ఎదురుగా వున్న కుర్చీలో కూర్చుంది శ్రావణి. విషయం చెప్పింది భవాని.

"ఎలాంటి భర్త కావాలని నువ్వు అనుకుంటున్నావో తెలుసుకోవాలని నాన్న అనుకుంటున్నారు"

తల వంచుకుని ఒక్క క్షణం మౌనంగా వుండిపోయింది శ్రావణి.

"అమ్మా! పెళ్ళంటే నూరేళ్ళ పంట. ఈ రోజుల్లో ఆడపిల్లలు కూడా చదువుకుని, ఉద్యోగాలు చేస్తూ వాళ్ళకంటూ కొన్ని అభిప్రాయాలు, అభిరుచులు, ఆశలు, ఆశయాలు ఏర్పరుచుకుంటున్నారు. అందుకే ఈ కాలం తండ్రిగా ఒక మాట నిన్ను కూడా అడిగి సంబంధాలు చూడటం మొదలుపెట్టాలని అడుగుతున్నాను."

"..."

"నాన్నగారు అడుగుతుంటే చెప్పవేమే. రోజూ వసపిట్టలా లొడలొడా మాట్లాడేదానివి. ఈరోజు ఈ మౌనం ఏమిటి? చెప్పందే ఎలా తెలుస్తుంది?" అంది భవాని ఉండబట్టలేక.

"భవానీ. దాన్ని తొందరపెట్టకు" అన్నాడు శివప్రసాద్.

"నాన్నా! పెళ్ళంటే నూరేళ్ళ పంట అని మీరే అన్నారు. అలాంటి నూరేళ్ళ జీవితాన్ని ఒక్క పది నిముషాల పెళ్ళి చూపులలో నిర్ణయించుకోమంటే ఎలా చెప్పను? ఏమని చెప్పను? నా జీవితంలోకి ఆహ్వానించబోయే ఆ వ్యక్తి ఎలాంటివాడో, అతని మనస్తత్వం ఎలాంటిదో, మా ఇద్దరి అభిరుచులు, అభిప్రాయాలూ ఒకలాంటివేనో కాదో తెలుసుకోకుండా నోరు విప్పకుండా తల వంచుకుని అతనితో మూడుముళ్ళు ఎలా వేయించుకోను? ఒకవేళ వేయించుకున్నా మా దాంపత్య జీవితంలో అభిప్రాయభేదాలు, అపార్థాలు, ఒకరినొకరు పొసగని పరిస్థితులు వస్తే ఆ బ్రతుకు నరకం కాదూ.."

శ్రావణి మాటలకు ఆశ్చర్యంగా తలెత్తి చూసాడు శివప్రసాద్.

"మేమంతా అలా చేసుకోలేదా" అంది భవాని.

"భవానీ! ఆ కాలం వేరు, ఈ కాలం వేరు. అమ్మాయిని చెప్పనీ..నువ్వు చెప్పమ్మా"

"ఏం చెప్పను నాన్నా..పెళ్ళి ఆలోచన వస్తే నేను చాలా 'టెన్స్'ను ఫీల్ అవుతున్నాను. చాలా ఆందోళనకు గురి అవుతున్నాను. ముక్కూ ముఖం తెలియని కొత్త వ్యక్తితో జీవితం ముడిపెట్టుకుని బ్రతుకంతా 'రాజీ'తో భారంగా గడిపేకన్నా నాకు బాగా తెలిసిన వ్యక్తిని, నా మనసు మెచ్చిన వ్యక్తిని మీ అనుమతితో పెళ్ళి చేసుకోవాలని అనుకుంటున్నాను-"

అవాక్కయిపోయాడు శివప్రసాద్. శ్రావణి-నా శ్రావణేనా ఇలా మాట్లాడుతోంది అని అనిపించింది ఆయనకు.

భవానికయితే మెదడు పూర్తిగా మొద్దుబారిపోయింది.

"అంటే..అంటే... ప్రేమ..ప్రేమపెళ్ళా?"

"ప్రేమ అన్న మాటకు ఎందుకమ్మా అంతగా భయపడుతున్నావు. ప్రేమ అంటే నీ దృష్టిలో సినిమాల్లో చూపించే డ్యూయెట్స్, పార్కులు పట్టుకొని తిరగటాలు, పెళ్ళికి ముందే హద్దులు మీరటాలు అనుకున్నావు కదూ. కానీ నిజ జీవితంలో రెండు ఎదిగిన మనసుల మధ్య కలిగే ప్రేమ. చాలా సున్నితంగా, ఉన్నతంగా వుంటుందని నీకు తెలియదు. ప్రేమ అంటే ఒకర్నొకరు ఇష్టపడటం. ప్రేమంటే ఒకరి అభిప్రాయాలు, ఒకరు ఎక్స్ఛేంజ్ చేసుకుని, ఇష్టాయిష్టాలను నిస్సంకోచంగా, నిర్మొహమాటంగా చర్చించుకోవడం. ఇలాంటి పెళ్ళిళ్ళలో ఆనందం, సుఖం కలకాలం వుంటాయని నా అభిప్రాయం నాన్నా-" ఏమాత్రం సంకోచం లేకుండా తన మనసులోని మాటను స్పష్టంగా చెప్పింది శ్రావణి.

"ఇంతకూ ఎవరే అతను?" ఉద్వేగంగా అడిగింది భవాని.

"నాతో కలిసి పి.జి. చేసి, ఇప్పుడు ఒక మంచి జాబ్‌లో సెటిల్ అయిన అభిలాష్. రెండు సంవత్సరాలుగా అతన్ని అబ్జర్వ్ చేస్తున్నాను"

"ఈ ప్రేమ పెళ్ళిళ్ళు మన ఇంటావంటా లేవు"

"అమ్మా..పదే పదే 'ప్రేమ' పదాన్ని ఉచ్చరిస్తూ ఎందుకలా టెన్షన్ పడిపోతున్నావ్? నేను ఒక్కసారయినా 'ప్రేమ' అన్న మాటను వాడటం గానీ, అతన్ని ప్రేమించానని చెప్పటంగానీ చేసానా? మీ అనుమతి ఉంటేనే ఈ పెళ్ళి జరుగుతుందని ఖచ్చితంగా చెప్పాను. అయినా నా మీద నమ్మకం లేదా అమ్మా నీకు? నియమనిష్టలు, ధర్మాచరణ వున్న ఈ ఇంట్లో, ఆది దంపతులలాంటి మీ చేతుల్లో పెరిగిన నేను మీకు తలవంపులు తెచ్చేలా ప్రవర్తిస్తానని ఎలా అనుకున్నావ్?"

తన తొందరపాటు తెలుసుకున్న భవానికి ఏం సమాధానం చెప్పాలో అర్థం కాలేదు.

"..అయినా అమ్మా..ప్రేమంటే ప్రేమపెళ్ళంటే ఎందుకంత భయం నీకు? ఇంటా, వంటా లేదా కదా. రుక్మిణి కృష్ణుడిని ప్రేమించి పురోహితుడి ద్వారా ప్రేమరాయబారం నడిపించలేదా? నువ్వు రోజూ పూజించే ఆ పార్వతి ఘోరతపస్సు చేసి తను కోరుకున్న శివుని భర్తగా పొందలేదా? అలాగే సుభద్ర అర్జునుడిని ప్రేమించి.." ఉన్నట్టుండి ఫక్కున నవ్వాడు శివప్రసాద్. ఆ నవ్వు వినిపించిన వైపు ఆశ్చర్యంగా చూసారు భవాని, శ్రావణి.

"ఇంక చాలమ్మా ఆపు. పురాణాల్లోని ఆ ప్రేమకథలన్నీ ఏకరువుపెట్టి మీ అమ్మను ఇంకా భయపెట్టకు. తను అసలే వట్టి పిరికిది" అన్నాడు. "భవానీ. మన అమ్మాయి ఏది చేసినా అది చాలా ఉన్నతంగా, ఉదాత్తంగా వుంటుందని ఇంకా అర్థం కాలేదా నీకు. వయసు, అనుభవం తెచ్చిన ఆలోచనలు మనవయితే కాలం నేర్పిన ఆలోచనలు, అవహగాన దానివి. మంచి ఎక్కడున్నా, ఏ కాలందైనా గ్రహించటం మనిషి కర్తవ్యం. ఎందుకంటే మనిషికి అది సుఖాన్ని, ఆనందాన్ని కలిగిస్తుంది గనుక. ఆనందోబ్రహ్మా అన్నది అందుకే. అమ్మాయికి మనం మంచి వరుణ్ణి వెతకాలని అనుకున్నాం. ఆ మంచి వరుడు అమ్మాయి ఎంచుకున్నదయితే, అందువల్ల వాళ్ళ దాంపత్యం సుఖంగా సంతోషంగా సాగిపోతుందని అనుకున్నప్పుడు ఇంక అభ్యంతరం చెప్పాల్సిన అవసరం ఏముంది మనకు?" అన్నాడు శివప్రసాద్.

నిజమేనన్నట్లు తల ఊపింది భవాని. ఆ అంగీకారం శ్రావణి ఆనందానికి అంచులు లేకుండా చేసింది.

* * *

రోజూ లాగానే ఆరోజూ-

బ్రాహ్మీముహూర్త సమయంలో లేచి స్నాన సంధ్యాదులు ముగించుకుని భార్య భవాని పెట్టిన టిఫిన్ ప్లేటు ముందు కూర్చున్నాడు శివప్రసాద్.

"అమ్మా! నాకూ టిఫిన్ పెట్టు!" అంటూ హేమంత్ అక్కడికి వచ్చాడు.

అమ్మా అన్న పిలుపు, స్నానం చేసి నీట్‌గా డ్రస్ చేసుకుని వచ్చి టేబుల్ ముందు కూర్చున్న ఆ పద్ధతీ ముచ్చటగా అనిపించి ఆనందంగా భర్త ముఖంలోకి చూసింది భవాని. ఆయన ముఖంలో చిరునవ్వు, కళ్ళల్లో తృప్తి తొణికిసలాడటం గమనించి ఆమె మనసు పొంగిపోయింది.

"నాన్నగారూ.. ఈరోజు ఒక మల్టీ నేషనల్ కంపెనీలో నాకు ఇంటర్వ్యూ వుంది. నన్ను ఆశీర్వదించండి" అన్నాడు హేమంత్ తండ్రికి పాదాభివందనం చేస్తూ. ఆ మాటలు పన్నీటి జల్లులా, ఆ వినయం వాటి తాలూకు చల్లదనంలా మనసుకు చల్లగా తాకి అక్కడున్న ముగ్గురినీ ఆనందాంబుధిలో ముంచేసింది.

